
# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 325 బుధవారం, జూలై 23, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam


# ఆ ఇద్దరే..



## మిగతా నేతలంతా సైలెంట్

**హైదరాబాద్** తెలంగాణలో అపోజిషన్ బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది. పార్టీ మిద, అతినేత మిద వస్తున్న విమర్శలు, ఆరోపణలను ఎదుర్కోవడంలో అయినా ప్రభుత్వ వైఫల్యాల మిదా ప్రశ్నించడంలో అయినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు ముందుంటున్నారు. అయితే పదేళ్ల పవర్‌లో ఉన్నప్పుడు అధికారం అనుభవించిన చాలా మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలెవరు తమంతట తాముగా ఏ కార్యక్రమం చేయడం లేదట. పార్టీ నేతలకు, క్యాడర్‌కు ఏ ఇబ్బందులు వచ్చినా, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వేధింపులు ఎదురైనా కేటీఆర్, హరీశ్‌రావు తప్ప మిగతా ముఖ్య నేతలు పెద్దగా స్పందించడం లేదట. తమ తమ జిల్లాల్లో జరుగుతున్న సంఘటనలపై కూడా పైనుంచి ఆదేశాలు వచ్చే వరకు మనకెందుకులే అన్న ధోరణితో ఉంటున్నారట బీఆర్ఎస్ కీలక లీడర్లు. మల్కాజ్‌గిరిలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వివాదం చెలరేగింది. బోనాల పండగ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ కాస్త ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌పై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారని అంటున్నారు. తమ పార్టీ నేతపై దాడి జరిగిందన్న విషయం తెలుకున్న వెంటనే ఖమ్మం పర్యటనలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా మల్కాజ్‌గిరిలోని కార్పొరేటల్ సునీత ఇంటికి వెళ్లి ఆమె భర్త రాము యాదవ్‌ను పరామర్శించారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే తమ పార్టీ నేతపై కాంగ్రెస్ లీడర్లు దాడి చేశారన్న విషయం తెలిసినా హైదరాబాద్‌లోని పార్టీ ముఖ్యనేతలు సైలెంట్ గా ఉండిపోయారట. కనీసం ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదట. కానీ కేటీఆర్ వెళ్లి వాళ్లను పరామర్శించి వచ్చాక అప్పుడు హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు మేల్కొన్నారట. అది కూడా కేటీఆర్ చెబితే కానీ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు కదలలేదని తెలుస్తోంది. మన పార్టీ నేతలపై దాడి జరిగితే ఎందుకు స్పందించలేదని కేటీఆర్ వారిని ప్రశ్నించినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్.అందులోనూ బీసీ వర్గం నేతపై దాడి జరిగితే కనీసం పార్టీలోని ఆ సామాజికవర్గం నేతలు కూడా స్పందించరా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేటీఆర్ చెప్పిన తర్వాత మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తదితరులు అప్పుడు మల్కాజ్‌గిరికి వెళ్లి దాడిలో గాయపడ్డ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌ను పరామర్శించారని తెలుస్తోంది. ఇదే పని ముందు చేసి ఉంటే బాగుండేదన్న చర్చ పార్టీలో జరుగుతోంది.ఈ ఒక్క ఇష్యూలోనే కాదు చాలా అంశాల్లో, చాలా సందర్భాల్లో కేటీఆర్, హరీశ్‌రావులు మినహా మిగతా ముఖ్యనేతలంతా తమకేం

2లో..

## లీగల్ నోటీసులకు
# భయపడే వ్యక్తిని కాదు

**- రామచందర్ రావు నోటీసులపై భట్టి విక్రమార్క రియాక్షన్**





**హైదరాబాద్** బీజేపీ తెలంగాణా అధ్యక్షుడు రామచందర్ రావు పంపిన లీగల్ నోటీసులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. భట్టి విక్రమార్క లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తి కాదన్నారు. సమయం వచ్చినప్పుడు పార్టీగా, వ్యక్తిగా లీగల్ నోటిసుకు ఎలా సమాధానం చెప్పాలో ఆ విధంగా చెబుతానని భట్టి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు దళితులు, బీసీలు, మైనార్టీలు అంటే చిన్న చూపు ఉందన్నారు. దేశంలో ఈ వర్గాలకు మేలు జరుగుతుంటే ఆయన పదేపదే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రామచంద్ర రావు పాత్ర ఏంటో అందరికీ తెలుసని భట్టి అన్నారు. హెచ్ సీ యూ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యోదంతంపై భట్టి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఇటీవల లీగల్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. తనపై చేసిన ఆరోపణలపై మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే రూ. 25 కోట్ల పరువునష్టం, క్రిమినల్ కేసులు కూడా ఎదుర్కోవలసి ఉంటుందని రామచందర్ రావు తన నోటీసుల్లో పేర్కొన్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి స్పందించారు. హైదరాబాద్ సెక్రటేరియట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు.కులగణన సర్వే అవసరం లేదన్న మోదీని జనగణనతో పాటు కుల గణన కూడా చేస్తామని నిర్ణయం తీసుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా, విజయవంతంగా కులగణన సర్వే పూర్తి చేసిందని భట్టి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేకి ముందు సర్వేకి తర్వాత అనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే చారిత్రాత్మకమైనదిగా చెప్పారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, లోక్ సభ, రాజ్యసభ ఎంపీల మద్దతు కూడగట్టేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు చెప్పారు.బీసీ బిల్లును త్వరితగతిన పార్లమెంట్లో ప్రవేశపెట్టి

2లో..

## తెలంగాణకు రెడ్ అలెర్ట్

**- మూడురోజులు భారీవర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికలు**



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ ను జారీ చేసింది. ఎన్నింటికి ఆరెంజ్ అలర్ట్, ఇంకొన్నిటికి ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు వాతావరణశాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న వెల్లడించారు. తెలంగాణలో ఈ నెల 26వ తేదీ వరకు భారీవర్షాలు కురవనున్న నేపథ్యంలో ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాలలో అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. అలాగే అదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది.హన్మకొండ, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జనగామ, సిద్దిపేట, మెదక్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. కాగా రేపు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే జూలై 24, 26 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

## 11వేల యూట్యూబ్ ఛానళ్లపై గూగుల్ వేటు

**- రష్యా, చైనావే అధికం**




**న్యూఢిల్లీ** అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నాయనే కారణంతో వివిధ దేశాలకు చెందిన సుమారు 11 వేల యూట్యూబ్ ఛానళ్లను తాజాగా గూగుల్ తొలగించింది. వీటిలో చైనా, రష్యాకు చెందిన ఛానళ్లు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇలా వేటు పడిన వాటిలో ఒక్క చైనాకు చెందినవే 7,700 ఉన్నట్లు గూగుల్ పేర్కొంది. అవి భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నట్లు గుర్తించింది. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసిస్తూ కంటెంట్‌ను పోస్టు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే రష్యాకు చెందిన 2 వేలకు పైగా యూట్యూబ్ ఛానళ్లను తొలగించినట్లు వెల్లడించింది. నాటో, ఉక్రెయిన్‌లను విమర్శిస్తూ రష్యాకు మద్దతుగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించామని గూగుల్ పేర్కొంది. అంతేగాక రష్యాలోని పలు

2లో..




# సర్పంచ్ ఎన్నికల్లో నోటా

**- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం**

**హైదరాబాద్** ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో మనకు ఎవరూ నచ్చకపోతే నోటాకు ఓటు వేసే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు ఈవీఎంలలో మాత్రమే నోటాకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. కానీ ఇకపై బ్యాలెట్ పేపర్ల మీద కూడా నోటాను ముద్రించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. త్వరలోనే తెలంగాణలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే బ్యాలెట్ పత్రాల్లో నోటా అందుబాటులోకి రానుంది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం నిర్వహించబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బ్యాలెట్ ద్వారానే నిర్వహిస్తుండగా దీనిలో నోటాను ముద్రించేలా ఎన్నికలు సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు. పోలింగ్ బాక్సులు, సిబ్బంది నియామకం వంటి అంశాలు ఓ కొలిక్కి వచ్చాయి. ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు ఒకేసారి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో జడ్పీటీసీ కోసం తెలుపు రంగులో, ఎంపీటీసీల కోసం గులాబీ రంగులోసభ్యుల బ్యాలెట్ ఉండేలా ప్రింటింగ్ ఏర్పాట్లు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలపై స్పష్టత వచ్చింది. అలానే నియోజకవర్గాల వారీగా ఓటర్ల విభజన పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారితో

2లో..

## ధన్ ఖడ్ రాజీనామాకు
# రాష్ట్రపతి ఆమోదం

**- ధన్ ఖడ్ కు ఆరోగ్యం చేకూరాలని మోడీ ఆకాంక్ష**



**న్యూఢిల్లీ** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు.

ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు. ఈ రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అవ్వడంతో.. త్వరలోనే కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ కూడా రాబోతుంది.

## రోడ్డు మీదనే నిలుస్తున్న వర్షపు నీరు

మంచిర్యాల, : కన్నెపల్లి మండలంలోని వీరాపూర్ గ్రామంలోని మెయిన్ రోడ్డు మీద వర్షపు నీరు ఎటు పోయే మార్గం లేక రోడ్డు మీదనే నిలువ ఉంటున్నాయి. దీంతో వాహనదారులకు, నడిచే వారికి చాలా ఇబ్బంది అవుతుందని స్థానికులు తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉండటం వల్ల, దోమల వల్ల వైరల్ జ్వరాల భారీన పడుతున్నారని, కావున ఉన్నత అధికారులు స్పందించి డ్రైనేజ్ ఏర్పాటు చేసి, నీరు నిలువ ఉండకుండా చేయాలి అని స్థానికులు పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి, కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తిరుమలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో అభివృద్ధి పథంలో సాగిపోవాలని స్వామివారిని మనసారా వేడుకున్నారు. ప్రజల సంక్షేమం ప్రాంత అభివృద్ధి కొరకు శ్రీవారిని ఆశీస్సులు కోరారు.

## సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

చెన్నూరు, : చెన్నూరు పట్టణంలోని జగన్నాథ ఆలయం, రాధాకృష్ణ ఆలయాల్లో ఆషాడ బహుల ఏకాదశి సందర్భంగా మంగళవారం మహిళలు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామాలను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు చికిత్స కోసమై
## రూ. 2 లక్ష రూపాయల చెక్కు అందజేత



సిర్పూర్, : కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు నివాసంలో బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన రామగిరి అరవింద్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. హైదరాబాద్ లోని ప్రఖ్యాత నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2 లక్షల చెక్ ను ఎమ్మెల్యే చొరవ తీసుకుని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్ఓసి లెటర్ను ఎమ్మెల్యే పేషంట్ కు అందజేయడం జరిగింది.

## రైతులకు రుణమాఫీ అమలు చేయాలని వినతి

ఆసిఫాబాద్, : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రైతులకు షరతులు లేని రూ. 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలంటూ జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ నేతృత్వంలో మంగళవారం అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ లకు వినతిపత్రం ఇచ్చారు. రైతులు బయట వ్యక్తుల నుంచి అప్పులు తీసుకొని బ్యాంకు రుణాలు చెల్లించారని, ప్రభుత్వం హామీ నెరవేర్చాల్సిందిగా డిమాండ్ చేశారు.

## గేదె ఎదురుతిరగడంతో వ్యక్తి మృతి

వేములవాడ,: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన కర్ర అనంతరెడ్డి ఆదివారం రాత్రి గేదెకు ముకుతాడు వేసి కట్టే ప్రయత్నంలో గేదె ఆకస్మికంగా ఎదురుతిరగడంతో కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతునికి భార్య అలియ, కూతురు ఉన్నారు.

## పని దొరకడం లేదని యువకుడు ఆత్మహత్య

జగిత్యాల, : నూకపల్లి డబుల్ రూం ఇళ్లలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. పని దొరకడం లేదన్న మనస్తాపంతో మహమ్మద్ షబ్బీర్ (20) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మల్యాల మండలానికి చెందిన షబ్బీర్ కూలీగా పనిచేస్తుండేవాడు. కొన్ని రోజులుగా ఉపాధి లేక తీవ్రంగా కలతచెందినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

సిరిసిల్ల, : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకుడు పెంటల వేణు అన్నారు. ఇల్లంతకుంట మండలం ఓబులాపురంలోని ముత్యాల పోచమ్మ ఆలయం వద్ద మంగళవారం బోర్వెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ.. బోర్ వేయడానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రూ 2 లక్షలు నిధులు వెచ్చించాడని పేర్కొన్నారు.

## గుండెపోటుతో ఆర్ఎంపీ మృతి

కొత్తగూడెం, : రామ నరసయ్య నగర్కి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మౌలా ఖాన్కు అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్కి తరలించగా, అక్కడ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ రామనరసయ్య నగర్, అన్నవరం, తుమ్మలపల్లి ప్రజలు శోకవ్యక్తం చేశారు. మాజీసర్పంచ్ వెంకన్నతో పాటు పలువురు ఖమ్మం వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు

## కోల్ మూమెంట్ ఈడీగా వెంకన్న బాధ్యతలు స్వీకరణ



భద్రాచలం, : సింగరేణి కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బి. వెంకన్న బాధ్యతలు చేపట్టారు. 2010 బ్యాచ్ కు చెందిన వెంకన్న మూడేళ్ల పాటు డిప్యుటేషన్ పై ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు హైదరాబాద్లో బాధ్యతలు స్వీకరించాక సీఎండీ ఎన్. బలరామ్ ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ. సింగరేణి సంస్థలో ఏటా సుమారు 700 లక్షల టన్నుల బొగ్గు రవాణా అవుతుందని, ఇందులో అధిక భాగం రైల్వే ద్వారానే సరఫరా చేస్తామని తెలిపారు.

## నాగల్ గిద్దలో నాసిరకంగా
## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం

నారాయణఖేడ్, : నాగల్ గిద్ద మండల కేంద్రం నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నాసిరకంగా ఉందని అక్కడికి వచ్చిన ప్రజలు వాపోతున్నారు. గత రెండు నెలలుగా బేస్మెంట్ కోసం గుంతలు తవ్వి వారం రోజుల కిందనే ఆరు పిల్లర్లతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ బిస్మిట్ చేసిన వారం రోజులకే కూలిపోయింది. ఇక్కడ పనిచేస్తున్న మేస్త్రి నిర్లక్ష్యం, అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా జరిగిందని ప్రజలు వాపోతున్నారు.

## ముత్తంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ

పటాన్చెరు, : పటాన్ చెరు మండలంలోని ముత్తంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శారద మంగళవారం అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో
## జూశీర్ంజూశీర్ంజూశీర్ం

సంగారెడ్డి, : భువనేశ్వర్ లో అత్యాచారం చేసిన ఎన్ఎస్ యుఐ నాయకున్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ముందు ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎన్ఎస్ యుఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకాష్ మాట్లాడుతూ.. అత్యాచారం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 349 ఉపాధ్యాయుల సర్దుబాటు

ఆందోల్,: సంగారెడ్డి జిల్లాలో 349 ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్దుబాటు ఉత్తర్వులు అందుకున్న ఉపాధ్యాయులు 24వ తేదీన వారికి కేటాయించిన పాఠశాలలో విధుల్లో చేరాలని చెప్పారు. పాఠశాల విద్య ఆదేశాల మేరకు విద్యార్థులు ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులను లేని చోటుకి సర్దుబాటు చేసినట్లు పేర్కొన్నారు.

## సంగారెడ్డిలో సంతకాల సేకరణ

జహీరాబాద్, : సంగారెడ్డిలో పాస్ పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ మెదక్, సిద్దిపేటలో పోర్టు కేంద్రం ఉన్న సంగారెడ్డిలో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ యాదవ్, అన్వర్, కృపానిది, సంతోష్ భాష, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## వంగూరులో ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యటన

అచ్చంపేట,: అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం వంగూరు మండలంలో పర్యటించనున్నారు. మండలంలోని చింతపల్లిలో గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం మిట్ట సదగోడ్ గ్రామంలో పర్యటించి కొత్తరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కోనాపూర్ లో సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. అనంతరం పోల్కంపల్లిలో పంచాయతీ కార్యాలయంను ప్రారంభిస్తారు.

## జూరాలకు కొనసాగుతున్న వరద...
## 8 గేట్లు ఎత్తివేత

వనపర్తి, : వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. మంగళవారం ప్రాజెక్టుకు 72, 000 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుందని అధికారులు వెంకటేశ్వర్లు, జుబేర్ అహ్మద్ తెలిపారు. అల్మట్టి ప్రాజెక్ట్ నుండి 60వేల ఔట్ ఫ్లో కొనసాగుతుందన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు జూరాలకు వారం రోజులపాటు వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 8 గేట్ల ద్వారా శ్రీశైలానికి నీటి విడుదల చేస్తున్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే



నారాయణపేట,: నారాయణపేట జిల్లా ధన్వాడ, మరికల్ మండలాలకు సంబంధించి రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ధన్వాడలోని కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ధన్వాడ తహశీల్దార్ సింధుజ, మరికల్ తహశీల్దార్ రామకోటి తెలిపారు. గ్రామాల వారిగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రెండు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులు విధిగా హాజరు కావాలని కోరారు.

## డీలర్ల నిర్లక్ష్యంతో లబ్ధిదారులకు సమాచారం లోపం

మహబూబ్నగర్, : నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ధన్వాడ-మరికల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సరిగ్గా నిర్వహించబడలేదు. అధికారులు, డీలర్లు నిర్లక్ష్యం వహించడంతో సమాచారం సరిగ్గా లభించక, 80 మందికి మాత్రమే పంపిణీ జరగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సిబ్బంది మాధవ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కలెక్టర్కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## వీరభద్ర ఆలయంలో
## లోక కళ్యాణార్థం హెూమం పూజలు

మక్తల్, : దామరగిద్ద మండల ఆరాధ్య దైవం క్యాతన్ పల్లి శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణార్థం అభిషేకం, హెూమ పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం దాతల సహకారం 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఎనిమిది వసతి గృహాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ, పూజారులు, వసతి గృహాల దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆరోగ్యబీమా పథకంపై వినతి

పినపాక, : తెలంగాణ న్యాయవాదుల ఆరోగ్య బీమా పథకంలో భాగంగా జిల్లాల వారీగా ఆస్పత్రులను పెంచాలని, రీయింబర్స్మెంట్ వేగవంతం చేయాలని న్యాయవాదులు కోరారు. ఈమేరకు ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యులు తాళ్లూరి దిలీప్, పసుపులేటి శ్రీనివాస్ ఢిల్లీలోని మెడ్ సేవా టీపీఏ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బాధ్యులకు వినతిపత్రం సమర్పించారు. మెడ్ సేవా అధికారులు దీపక్ కుమార్, గీత సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## ఆ ఇద్దరే..

పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న చర్చ బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై వేధింపులు ఎక్కువయ్యాయని వాపోతోంది క్యాడర్. పార్టీ నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా మిగతా నేతలు పెద్దగా స్పందించడం లేదని అంటున్నారు. అప్పుడు కూడా కేటీఆర్ లేదంటే హరీశ్రావులు చెబితే తప్ప ముఖ్య నేతలెవ్వరు రెస్పాండ్ కావడం లేదని చెబుతున్నారు. ఇలా ప్రతిసారి పైనుంచి ఆదేశాలు వస్తేనో అధిష్టానం చెబితేనో తప్ప మిగతా సందర్భాల్లో తమకెందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటున్నారట బీఆర్ఎస్ నేతలు. అధికార కాంగ్రెస్, బీజేపీ నుంచి పార్టీ అధినేత కేసీఆర్ లేదంటే మిగతా వారిపై విమర్శలు, ఆరోపణలు చేసిన సందర్భాల్లోను పైనుంచి చెబితే ముఖ్యనేతలు రియాక్ట్ కావడం లేదని లేదని తెలుస్తోంది. ఇలా అన్నీ కేటీఆర్, హరీశ్రావులే చూసుకోవాలంటే కష్టమేనని, అన్నింటికీ వాళ్లే స్పందించాలంటే అయ్యే పని కాదని పార్టీ ముఖ్య నేతల్లో మార్పు రావాలన్న టాక్ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

## లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తిని కాదు

మద్దతు కూడగట్టడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది ఎంపీలు కూడా కలిసి వస్తారన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతామని తమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారని, ఆ మేరకు విజయవంతంగా కుల గణన పూర్తి చేసి కేబినెట్ లో, ఆ తర్వాత అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింపజేశామన్నారు. కుల గణనలో తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని, దేశంలోని ఏ రాష్ట్రం అయినా కులగణన చేపట్టాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుసరించాల్సిందేనని భట్టి అన్నారు. గతంలో దేశంలో చేపట్టిన వివిధ రకాల సర్వేలు, వారి అనుభవాలు పరిగణలోకి తీసుకున్నామన్నారు. సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి తయారీ విధానం, జిల్లా, రాష్ట్రస్థాయిలో భాగస్వాములు అందరినీ సర్వేకు ముందే సమావేశపరిచి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్ళామన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఒక బ్లాక్, ప్రతి బ్లాక్ కు ఒక అధికారిని నియమించామని, పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో సర్వే జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు అసెంబ్లీలోనే బీజేపీ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు ఇచ్చారన్నారు. అదేవిధంగా పార్లమెంటులో కూడా పార్టీలకతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నట్లు చెప్పారు. యాభై శాతం రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందని ఆర్డినెన్స్ తీసుకు వచ్చామని, ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ల బిల్లు మేమే తెచ్చాం, మేమే పరిష్కరించుకోవాలని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ప్రకటించారని, ఆయన విషయాన్ని సరిగా అవగాహన చేసుకోలేదని భావిస్తున్నట్లు భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అనేది కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంశమని, రాజకీయ పార్టీలకు సంబంధించింది కాదన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్ళు అన్నీ గాలికి వదిలేశారని, తమకు నిబద్ధత ఉంది కాబట్టే ప్రణాళికా ప్రకారం ముందుకు వెళుతున్నట్లు భట్టి పేర్కొన్నారు.

## 11వేల యూట్యూబ్ ఛానళ్లపై గూగుల్ వేటు

సంస్థలకు సైతం ఈ ఛానళ్లతో సంబంధాలు ఉన్నట్లు తెలిపింది. చైనా, రష్యాతో పాటు ఇజ్రాయెల్, తుర్కియే, ఇరాన్, ఘనా, అజర్బైజాన్, రొమేనియాకు చెందిన యూట్యూబ్ ఛానళ్లను కూడా తొలగించినట్లు వెల్లడించింది. ఆయా దేశాలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతాలకు విఘాతం కలిగించేలా నిరాధార వార్తలు, కంటెంట్ను ప్రచారం చేస్తున్నందున చర్యలు తీసుకున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది.

## సర్పంచ్ ఎన్నికల్లో నోటా

పాటు మరో నలుగురు సిబ్బందిని నియమిస్తూ వారికి శిక్షణ ఇచ్చే ప్రక్రియ కూడా మొదలుపెట్టారు. అలానే ఓటరు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఇద్దరు సభ్యులకు ఒకే రోజు ఓటు వేయాల్సి ఉంది. దీనిలో భాగంగా ముందుగా ఓటరుకు ఎంపీటీసీ అభ్యర్థికి ఓటు వేసేలా బ్యాలెట్ ఇస్తారు. ఆ తరువాత అదే గదిలో జడ్పీటీసీ క్యాండెట్కు ఓటు వేసేందుకు బ్యాలెట్ పత్రం అందిస్తారు. ఇలా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఇద్దరు అభ్యర్థులకు రెండు ఓట్లు వేశాకే.. ఓటరు పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్లో పోటీ చేసే అభ్యర్థి వయసు 21ఏళ్లు నిండి ఉండాలి. పోటీకి కనీసం ఒకరోజు ముందే బ్యాంకు అకౌంట్ తెరవాలి. ఆ ఖాతా నుంచే ఎన్నికలకు సంబంధించిన ఖర్చులు చేస్తున్నట్లుగా సదరు అభ్యర్థి నామినేషన్ వేసిన రోజున రిటర్నింగ్ అధికారికి రాతపూర్వకంగా తెలపాలి. 2018 పంచాయతీరాజ్ చట్టం 243(3) ప్రకారం ఒక అభ్యర్థి ఎంపీటీసీ, జడ్పీటీసీకి పోటీ చేస్తున్న స్థానాలు ఒకటి కంటే ఎక్కువ ఉండరాదు. ఎవరైనా అభ్యర్థి రెండు చోట్ల పోటీ చేస్తున్నట్లు గుర్తిస్తే వారి నామినేషన్లను రెండు చోట్ల తిరస్కరించే అవకాశం ఉంటుంది.

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

నకిరేకల్, : నకిరేకల్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి 42వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మాల మహానాడు సాగర్
## వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేశ్వర్లు

నాగార్జునసాగర్,: మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు, హాలియా గెస్ట్ హౌస్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మదారిగూడెం గ్రామానికి చెందిన రువ్వ వెంకటేశ్వర్లును నాగార్జునసాగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించి నియమపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు

కామారెడ్డి, : కామారెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు అపర్ణ దోమకొండలో మంగళవారం ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలో రైతులకు సరిపడా యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు సరైన మోతాదులో యూరియా వాడాలని సూచించారు.

మోతాదుకు మించి యూరియా వాడటం వలన చీడ పీడలు ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మణిదీపిక, ముత్యంపేట సొసైటీ చైర్మన్ తిరుపతి గౌడ్ ఉన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా 150 పోగొట్టుకున్న
## మొబైల్ ఫోన్ల రికవరీ

ఎల్లారెడ్డి, : సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన పడొద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరీకి గురైన 150 మొబైల్ ఫోన్లను ( సుమారు 25 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుందని వెల్లడించారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం అన్నారు.

## భారీ వర్షంతో అడవి లింగాల
## చెక్ డ్యామ్ కు జలకళ

జుక్కల్, : ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల్ -పోసాని పల్లికి సంబదించిన వాగులపై కట్టిన చెక్ డ్యాంలు రాత్రి కురిసిన వర్షానికి జలకళ ను సంతరించుకున్నాయి. మంగలవరం ఉదయం ఈ చెక్ డ్యాంలో కొత్త నీరు పరుగులు తీస్తుంది. దీంతో ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ లో 4. 3మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 23, జులై 2025




# శీతల పండుగను ఘనంగా నిర్వహించిన గిరిజన నాయకులు






**రామాయంపేట. 22.( ప్రజా సర్వం)** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కాట్రియాల తండాలో గిరిజనుల ఆరాధ్య దేవత అయిన శీతల మాత పండుగను భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి నవధాన్యాలు సేకరించి, ఆలయానికి శోభాయాత్రగా తీసుకువెళ్లారు. గిరిజన యువకులు, మహిళలు సంప్రదాయ వేషధారణలో భక్తిగీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ పల్లెను చుట్టి శోభా యాత్ర నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆపై శీతల మాత అమ్మవారికి నవధాన్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే, తాండాలోని గోమాతలకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ..“ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నాం,” అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని, పండుగను సాంప్రదాయబద్ధంగా విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాల్య నాయక్, ఆలయ పూజారి రాజు మహారాజ్, జత్య నాయక్, బాల్య నాయక్, వస్త్రం నాయక్, దుర్గా నాయక్, బాల్యనాయక్, కంలియా నాయక్, సర్దార్ నాయక్, శివ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో షాప్స్ దగ్ధం





**మెదక్ జూలై 22 (ప్రజా స్వరం)** విద్యుత్ షాక్ సర్క్యూట్ తో మూడు దుకాణాలు దగ్ధమైన సంఘటన మెదక్ పట్టణం ఆర్టీసీ బస్ డిపో సమీపంలో సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తమ షాపులు కాలిపోతున్నాయని పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న షాపు యజమానులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగింది. పూర్తిగా అప్పటికే షాపులు దగ్ధమైపోయాయి. బాధితులు షాప్ పైనే జీవన ఆధారం ఉన్నామని షాప్స్ కాలిపోవడంతో తమ జీవనాధారం కోల్పోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రామాయంపేటలో అనధికార క్లినిక్పై వైద్యశాఖ దాడులు



**రామాయంపేట 22.( ప్రజా సర్వం)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో ఎలాంటి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నట్లు ఫిర్యాదుతో “గణపతి క్లినిక్”పై వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ %ఐవీఎూ% అనిలా, మండల వైద్యాధికారి డా. హరిప్రియ, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రావు, డెమో ఆఫీసర్ శ్రీనివాస్ బృందం తనిఖీలలో పాల్గొన్నారు. క్లినిక్ నిర్వహణ, సౌకర్యాలు, వైద్యుల అర్హత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట / జులై 22 (ప్రజా స్వరం)** : నూతనంగా ఎన్నికైన టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా దేవర యంజాల్ కు చెందిన పీసరి మహిపాల్ రెడ్డిని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ నుంచి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వంగ శ్రీకాంత్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించి పార్టీ కోసం మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి శ్రీకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం మాధవరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పేర బోయిన ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ తండాలో ఘనంగా సీతలా భవాని పండుగ




శామీర్ పేట జూలై 22(ప్రజా స్వరం)మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని లక్ష్మాపూర్ తండాలో ప్రకృతిని పూజించే పండగ మంగళవారం బంజారా అరధ్య దైవం శీతల భవాని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పాడి పశువుల సంపద ప్రజలంతా ఆరోగ్యంగా సుఖ శాంతులతో క్షేమంగా ఉండాలని బంజారా ప్రతిసారి ప్రకృతి దేవతలను పూజిస్తారు. తండా వాసులంతా బంజారా సాంప్రదాయ దుస్తుల్లో తండా ప్రధాన కూడలిలో నృత్యాలు చేస్తూ గిరిజన పాటలు పాడుతూ శీతల భవానిని నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన యువజన సంఘం నాయక్ గుగులోత్ వెంకటేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ సక్రిలక్ష్మణ్ నాయక్, అంజి నాయక్, రఘునాయక్, హీరాలల్ నాయక్ నందు నాయక్, శంకర్ నాయక్, సెకెందర్ నాయక్, బాణ్య నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ

శామీర్ పేట, జూలై 22 (ప్రజా స్వరం) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా కుషాయిగూడకు చెందిన మచ్చ లక్ష్మణ్ గౌడ్, జ్యోతి దంపతులు, అలాగే శామీర్ పేటకు చెందిన భారత్ గ్యాస్ ఏజెన్సీ గౌరీనేని పూర్ణచందర్, అర్చన దంపతులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.


## బాలలు బడులకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలి

- ఆపరేషన్ ముస్కాన్ లో 20 రోజుల వ్యవధిలో 84 మంది బాలల సంరక్షణ..
- జిల్లా వ్యాప్తంగా 50 కేసుల నమోదు. - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు..
- ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**మెదక్ జూలై 22 (ప్రజా స్వరం)** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా 20 రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషి తో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల సమన్వయంతో సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముఖ్యంగా హెూటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యంబడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 84 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరవాత ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలన్నారు. ఓపెన్ స్కూల్ లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారాని అన్నారు. రెగ్యులర్ కోర్సుస్ కు సమానమైన అవకాశాలన్ని కూడా ఓపన్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులకు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డిసిపిఓ కరుణ శ్రీ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి రాజు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు



**మెదక్ జూలై 22 (ప్రజా స్వరం)** ఆషాఢ మాసం చివరి మంగళవారం పురస్కరించుకొని ఆరేకటిక సంఘం ఆధ్వర్యంలో బోనాలు పండగ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి జిల్లా కేంద్రంలోని నల్ల పోచమ్మ, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ లోని నల్లపోచమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. భక్తులకు ఇబ్బందులు కాకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శివసత్తుల, పోతరాజుల నృత్యాలు, అమ్మవారి రథం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆరెకటక సంఘం బాధ్యులు పాల్గొన్నారు



ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్
హైదరాబాద్ బుధవారం 23, జులై 2025

# హర్యానాలో భూకంపం..

**చండీఘడ్** హర్యానాలోని ఫరీదాబాద్లో మంగళవారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 3.2గా నమోదైంది. జూలై 22న ఉదయం 6:08 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు ఉత్పన్నమయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంపం కారణంగా నిద్రలోంచి పూర్తిగా మేల్కొక ముందే అక్కడి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# 24 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు

**న్యూఢిల్లీ :** ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికాకు పేరు ఉంది. రెండవ స్థానంలో చైనా ఉంది. మూడో స్థానంలో జర్మనీ కొనసాగుతోంది.. నాలుగు స్థానంలో ఇండియా ఉంది. తొలి మూడు దేశాలకు సాధ్యం కానిది.. ఆ మూడు దేశాలు చేయలేనిది భారత్ చేసింది. చేయడం మాత్రమే కాదు సరికొత్త చరిత్ర సృష్టించింది.. ఆ మూడు దేశాలు కలలో కూడా ఊహించని అద్భుతాన్ని చేసింది.డిజిటల్ లావాదేవీలలో దూసుకుపోతోంది. ఫైవ్ స్టార్ హోటల్ నుంచి మొదలు పెడితే కూరగాయల దుకాణం వరకు ప్రతి లావాదేవీ కూడా అంతర్జాలం లోనే జరిగిపోతుంది. అరుదుగా మాత్రమే నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. మనదేశంలో జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు యూపీఐ ద్వారా జరిగాయి అంటే.. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది. గత ఏడది జూన్ నెలతో పోల్చి చూస్తే ఇది 32 శాతం అధికమని తెలుస్తోంది. "వ్యక్తిగత.. చిన్నచిన్న వ్యాపారులకు డిజిటల్ చెల్లింపు అనేది ఆర్థిక సాధనంగా మారింది. వారి వ్యాపారాలు డిజిటల్ విధానంలోనే సాగుతున్నాయి. ఇవన్నీ కూడా వారి ఆర్థికముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. చెల్లింపుల విధానం మారడం వల్ల వ్యాపారాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని" అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది.మనదేశంలో కోవిడ్ కంటే ముందు డిజిటల్ విధానంలో చెల్లింపులు ఒక స్థాయి వ్యక్తులకు మాత్రమే పరిమితమయ్యేవి. కానీ కోవిడ్ తర్వాత ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. డిజిటల్ చెల్లింపులు అనేవి అన్ని రంగాలకు విస్తరించాయి. కనీవినీ ఎరుగని రీతిలో చెల్లింపుల స్థాయి పెరిగిపోయింది. అందువల్లే ఈ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్నాయి.. ప్రభుత్వం కూడా డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేస్తున్న నేపథ్యంలో.. ఆర్థిక లావాదేవీలు మరింత పెరిగిపోతున్నాయి. అందువల్లే ప్రజలు చెల్లింపుల కోసం మరో మాటకు తావు లేకుండా యూపీఐ విధానాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఏడాది వ్యవధిలోనే 32 శాతం డిజిటల్ లావాదేవీలు పెరిగాయంటే.. భవిష్యత్ కాలంలో ఈ శాతం మరింత పెరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు.ఆర్థికంగా శక్తివంతమైన తొలి మూడు దేశాలలో ఆన్లైన్ లావాదేవీలు అంతంత మాత్రమే సాగుతున్నాయి. ఇప్పటికీ ఆ దేశాలలో కొంతమంది ప్రజలకు ఆన్లైన్ లావాదేవీల మీద అవగాహన లేదు. అవగాహన కల్పించే ప్రయత్నాలను అక్కడ ప్రభుత్వాలు చేయడం లేదు. అక్షరాస్యతపరంగా ఆ మూడు దేశాలు మనకంటే మెరుగ్గానే ఉన్నప్పటికీ ఆర్థిక అక్షరాస్యత విషయంలో మాత్రం వెనుకబడే ఉన్నాయి. ఇప్పటికీ ఆదేశాలలో చెల్లింపులు నగదు ద్వారానే సాగుతున్నాయి.. డిజిటల్ విధానంలో చెల్లింపుల వల్ల ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన ఉంటుంది. మోసాలకు ఆస్కారం ఉండదు. పారదర్శకతకు పెద్దపీట వేయడం వల్ల అవకతవకలకు అవకాశం ఉండదు.

# ఏఐ హబ్ గా భారత్....

**బెంగళూరు :** ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ఫ్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జీడీపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# హరీష్‌కు సోషల్ మీడియాలో కౌంటర్లు

## మాకో ఎకరం ఇప్పించాలంటూ రిక్వెస్టులు

**హైదరాబాద్ :** రాజకీయాలన్నాక మాటలు మాట్లాడితే సరిపోదు. వాస్తవ పరిస్థితులు చెప్పాలి. కానీ తమ పార్టీ ప్రయోజనాలను, ప్రత్యర్థులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలంటే బురద చల్లడం ఒక్కటే మార్గం. తాము చెప్పిన మాటలు వంద మందిలో పది మంది అయినా నమ్ముతారని కావచ్చు. తాజాగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేసిన కామెంట్స్ కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమి వచ్చేదని, కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సీన్ రివర్స్ అయిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎకరా భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాల భూమి వస్తుందని హరీశ్ రావు అన్నారు. ఈ అకౌంట్ వెనుక ఉంది ఎవరో తెలుసా? నాడు చంద్రబాబు కూడా... అయితే 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లోనూ అక్కడ ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు ఇదే మాట మాట్లాడారు. ఏపీలో నాలుగు ఎకరాల భూమి అమ్మితే తెలంగాణలో ఎకరం భూమి వస్తుందని పదే పదే ఆయన ఎన్నికల ప్రచారంలోనూ పదే పదే చెప్పారు. అయితే హరీశ్ రావు తెలంగాణలో ఎక్కడ భూముల ధరలు తగ్గాయో చెప్పాలని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూముల ధరలు ఎక్కడ పెరిగాయో చెప్పాలని, అలాగే తెలంగాణలోనూ తగ్గిన భూముల ధరలు ఎక్కడో చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్న సమయంలోనూ హైదరాబాద్ లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని చెబుతున్నారు.అలాగే తెలంగాణలోనూ మారుమూల ప్రాంతాల్లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని, కేవలం ప్రచారం చేసినంత మాత్రాన జనం నమ్మరని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. దమ్ముంటే తమ సవాల్ కు సిద్ధం కావాలని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమిని అమ్ముదామని, ఇక్కడ ఆ సొమ్ముతో కనీసం రెండు ఎకరాలు కొంటే తాము పదవులకు రాజీనామా చేస్తామని ఛాలెంజ్ చేస్తున్నారు. హరీశ్ రావు ఊదర గొట్టే మాటలు మానుకోవాలంటూ హెచ్చరిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కంటే ఇప్పుడు భూముల ధరలు రెట్టింపయిన విషయాన్ని మీకు అత్యంత సన్నిహితులైన రియల్ ఎస్టేట్ వ్యాపారులన కనుక్కోవాలంటూ సోషల్ మీడియాలో సవాల్ విసురుతున్నారు.

# వరంగల్ లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

**వరంగల్ :** వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారుకొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్ఏ, డెమో రూంలకు కేటాయించారు. 2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు. 3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు). 4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు.

6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు

7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు

8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు,

9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు

10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ

11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు.

12వ: సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మానసిక రోగులు, మెడికల్ వార్డు ఏర్పాటు చేయనున్నారు.

13, 14వ అంతస్తుల్లో: సెమీ, వీఐపీ ప్రైవేటు గదులు

15వ: బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు.మిగిలిన 9 అంతస్తుల్లో ఆయా వైద్య విభాగాల ఫ్యాకల్టీకి కేటాయించేలా ప్రణాళికలకు రూపొందించారు. ఈ నెలాఖరు వరకు.. ఎంజీఎంలోని అన్ని వైద్య విభాగాల ప్రొఫెసర్లుఅందించే నివేదిక ఆధారంగా మార్పులుచేర్పులు చేయిస్తామని ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నోడల్ అధికారి తెలిపారు. ఈ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఒకే చోట.. అది కూడా ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

అంతా ఓకే, అడ్రస్సే తేడా కొట్టింది.. ప్రియుడితో కలిసి అడ్డంగా దొరికేసిన మహిళ..వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన ఈ ఆస్పత్రి నిర్మాణం దాదాపు పూర్తయింది. దీనిలో 2 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి. 2021 జూన్ 21న అప్పటి సీఎం కేసీఆర్ ఈ భవనానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఇది ప్రజలకు వైద్య సేవలు అందించనుంది.

# రేవంత్ సోత్కర్షపై చర్చోపచర్చలు

నాయకుడు ఎప్పుడూ కళ్లు నెత్తిమీద పెట్టుకోవద్దు.. ఎప్పుడూ కాళ్లు నేల మీద ఉండాలి. తాము ఎక్కడి నుంచి వచ్చాము.. ఎలా ఎదిగామన్నది మరవకూడదు. అసలు మూలాలు మరిచిపోవద్దు. అలా మరిచిపోతే మనం మంచి నేతగా నిలబడలేం. వైఎస్ఆర్ ఈ విషయంలో ఆదర్శుడు. ఆయన తన మూలాలు మరిచిపోకుండా సీఎం అయినా కూడా గతంలో తనకు సాయం చేసిన వారిని గుర్తు పెట్టుకున్నాడు. వారికి అండగా నిలిచాడు..కానీ తెలంగాణ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డిలో వచ్చిన ఈ మార్పు విమర్శలకు దారితీస్తోంది. అవును.. ఎదోలా దక్కా మొక్కీలు తిని రేవంత్ సీఎం అయ్యాడు. టీడీపీ నుంచి కాంగ్రెస్ లోకి.. తర్వాత కేసీఆర్ ను ఎదురించి జైలు పాలు కావడం.. సానుభూతి రావడం.. ఇలా ఒక్కో మెట్టు ఎక్కాడు.అయితే సీఎం అయ్యాక తన వర్గానికే పదవులు ఇచ్చుకుంటున్నారని.. తాను చెప్పిన వారినే అందలమెక్కిస్తున్నాడన్న విమర్శలు ఉన్నాయి. సరే వ్యతిరేకత రాకుండా ఏ నేత అయినా ఇలానే చేస్తాడు.. అందులో తప్పు పట్టడానికి ఏం లేదు..కానీ తాను నియామకం చేసిన నేతల విషయంలోనే రేవంత్ రెడ్డి తీరు వివాదాస్పదమవుతోంది. అదే అందరికీ రేవంత్ పై నెగెటివిటీని వ్యాపింపచేస్తోంది. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారికీ పదవులు ఇచ్చాడు మెచ్చుకోవాల్సిందే.. కానీ ఆ పదవులు ఇచ్చి వారిని నేనే ఇలా చేశానని.. వారి కులగోత్రాలను అందరి ముందు చెప్పడం మాత్రం ఏమాత్రం మంచి పద్ధతి కాదు..చేసిన సాయం మరొకరికి తెలియకుండా నడవాలంటారు. సాయం చేసిన మనం చెప్పొద్దు.. అందుకున్న వారు చెబితేనే దానికి విలువ.. తాజాగా రేవంత్ రెడ్డి ఇద్దరిని మంత్రులుగా చేశాడు. ఓ బీసీ సభలో అది తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ క్రెడిట్ నాదేనంటూ మాట్లాడిన మాటలు బూమరాంగ్ అయ్యాయి. వారిని తిట్టాడా? లేక పొగిడాడా? అన్న కోణంలో వైరల్ అయ్యాయి.. "బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశాను.. చేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను" అన్న డైలాగులు విమర్శల పాలయ్యాయి..ఎంత చేసినా ఆ క్రెడిట్ ను చెప్పుకోవడానికి ఆ నేతలను అవమానించేలా మాట్లాడడంపైనే విమర్శలు వస్తున్నాయి. చేసింది చెప్పుకోవడం గొప్ప కాదు.. పదిమంది చెప్పుకునేలా చేయడం గొప్ప. ఆ విషయాన్ని రేవంత్ గ్రహిస్తే మేలు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశానుచేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను ? సీఎం రేవంత్ రెడ్డి

# ఏటీసీల్లో కొత్త కోర్సులు

**హైదరాబాద్ :** తెలంగాణలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం అధునాతన సాంకేతిక కేంద్రాల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు ఉండాలని, జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూడు దశల్లో ఏటీసీల అభివృద్ధి జరుగుతుందని, మొదటి రెండు దశల్లో 49 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు.తెలంగాణ యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ( ఏటీసీ ) ఏర్పాటు, పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా ఏటీసీలను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. మూడు ఫేజ్‌ల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీ ఏర్పాటు చేసి ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే కోర్సులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలని, ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.రాష్ట్రంలో మూడు ఫేజ్‌లలో ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3గా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ఫేజ్ -1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తున్నామని.. వాటి పురోగతిపై ఈ సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫేజ్ - 1, ఫేజ్ - 2లో ఇప్పటి వరకు 49 అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు.ఏటీసీల ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదకను పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏటీసీ ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలంటూ అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు.గిగ్ వర్కర్స్ పాలసీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని అధికారులు రేవంత్ రెడ్డి వివరించారు. వీళ్ల కోసం అధికారులు ఒక చట్టబద్ధమైన గుర్తింపు అంశాలన్ని పాలసీలో ప్రతిపాదించారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు. గిగ్ వర్కర్స్ సమాచారం మొత్తం ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలంటూ సీఎం సూచించారు.

# ఆ ఇద్దరే...నేతలంతా సైలెంట్...

**హైదరాబాద్ :** తెలంగాణలో అపోజిషన్ బీఆర్ఎస్..అధికార కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది. పార్టీ మీద, అతినేత మీద వస్తున్న విమర్శలు, ఆరోపణలను ఎదుర్కోవడంలో అయినా..ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రశ్నించడంలో అయినా..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు ముందుంటున్నారు. అయితే పదేళ్లు పవర్‌లో ఉన్నప్పుడు అధికారం అనుభవించిన చాలా మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలెవరు తమంతట తాముగా ఏ కార్యక్రమం చేయడం లేదట.పార్టీ నేతలకు, క్యాడర్‌కు ఏ ఇబ్బందులు వచ్చినా, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వేధింపులు ఎదురైనా కేటీఆర్, హరీశ్‌రావు తప్ప మిగతా ముఖ్య నేతలు పెద్దగా స్పందించడం లేదట. తమ తమ జిల్లాల్లో జరుగుతున్న సంఘటనలపై కూడా పైనుంచి ఆదేశాలు వచ్చే వరకు మనకెందుకులే అన్న ధోరణితో ఉంటున్నారట బీఆర్ఎస్ కీలక లీడర్లు.మల్కాజ్‌గిరిలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వివాదం చెలరేగింది. బోనాల పండగ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ కాస్త ఘర్షణకు దారితీసింది.

ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌పై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారని అంటున్నారు. తమ పార్టీ నేతపై దాడి జరిగిందన్న విషయం తెలుకున్న వెంటనే ఖమ్మం పర్యటనలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా మల్కాజ్‌గిరిలోని కార్పొరేటర్ సునీత ఇంటికి వెళ్లి ఆమె భర్త రాము యాదవ్‌ను పరామర్శించారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే తమ పార్టీ నేతపై కాంగ్రెస్ లీడర్లు దాడి చేశారన్న విషయం తెలిసినా హైదరాబాద్‌లోని పార్టీ ముఖ్యనేతలు మందు సైలెంట్‌గా ఉండిపోయారట. కనీసం ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదట. కానీ కేటీఆర్ వెళ్లి వాళ్లను పరామర్శించి వచ్చాక అప్పుడు హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు మేల్కొన్నారట. అది కూడా కేటీఆర్ చెబితే కానీ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు కదలలేదని తెలుస్తోంది. మన పార్టీ నేతలపై దాడి జరిగితే ఎందుకు స్పందించలేదని కేటీఆర్ వారిని ప్రశ్నించినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్.అందులోనూ బీసీ వర్గం నేతపై దాడి జరిగితే కనీసం పార్టీలోని ఆ సామాజికవర్గం నేతలు కూడా స్పందించరా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేటీఆర్ చెప్పిన తర్వాత మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తదితరులు అప్పుడు మల్కాజ్‌గిరికి వెళ్లి దాడిలో గాయపడ్డ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌ను పరామర్శించారని తెలుస్తోంది. ఇదే పని ముందు చేసి ఉంటే బాగుండేదన్న చర్చ పార్టీలో జరుగుతోంది.ఈ ఒక్క ఇష్యూలోనే కాదు చాలా అంశాల్లో, చాలా సందర్భాల్లో కేటీఆర్, హరీశ్‌రావులు మినహా మిగతా ముఖ్యనేతలంతా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న చర్చ బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై వేధింపులు ఎక్కువయ్యాయని వాపోతోంది క్యాడర్. పార్టీ నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా మిగతా నేతలు పెద్దగా స్పందించడం లేదని అంటున్నారు. అప్పుడు కూడా కేటీఆర్ లేదంటే హరీశ్‌రావులు చెబితే తప్ప ముఖ్య నేతలెవ్వరు రెస్పాండ్ కావడం లేదని చెబుతున్నారు.ఇలా ప్రతిసారి పైనుంచి ఆదేశాలు వస్తేనో.. అధిష్టానం చెబితేనో తప్ప మిగతా సందర్భాల్లో తమకెందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటున్నారట బీఆర్ఎస్ నేతలు. అధికార కాంగ్రెస్, బీజేపీ నుంచి పార్టీ అధినేత కేసీఆర్ లేదంటే మిగతా వారిపై విమర్శలు, ఆరోపణలు చేసిన సందర్భాల్లోను పైనుంచి చెబితే ముఖ్యనేతలు రియాక్ట్ కావడం లేదని లేదని తెలుస్తోంది. ఇలా అన్నీ కేటీఆర్, హరీశ్‌రావులే చూసుకోవాలంటే కష్టమేనని, అన్నింటికీ వాళ్లే స్పందించాలంటే అయ్యే పని కాదని పార్టీ ముఖ్య నేతల్లో మార్పు రావాలన్న టాక్ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

# హెచ్ సీఏలో ఏం జరుగుతోంది

**హైదరాబాద్ :** కొన్ని రోజులుగా హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారం ప్రధానంగా చర్చల్లో నిలుస్తోంది. హెచ్‌సీఏ అవినీతి, అక్రమాలపై ఇప్పటికే సీఐడీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో హెచ్‌సీఏ అక్రమాలు తవ్వుతున్న కొద్దీ ఒక్కొక్క టిగా బయటపడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తూ జిల్లాల్లో, గ్రామీణ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారుల భవిష్యత్‌ను హెచ్‌సీఏ ఫణంగా పెట్టింది.తద్వారా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడింది. ఎన్నో ఏళ్లుగా జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురవుతున్నప్పటికీ హెచ్‌సీఏ అధ్యక్షు డిగా జగన్‌మోహన్‌రావు ఎన్నికైన తర్వా త ఇది మరింత దిగజారిపోయింది. అధికారిక లెక్కల్లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధుల విని యోగం మాత్రం మచ్చుకు కూడా కనిపించడంలేదు.హెచ్‌సీఏ జిల్లాల్లోని క్లబ్‌లకు పేరుకే నిధులను ప్రకటించి చేతు లు దులుపుకుంటోంది. ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేయాల్సిన హెచ్‌సీఏ తన బాధ్యతను విస్మరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి ఉన్న పిల్లల్లో క్రికెట్‌లో నైపుణ్యం పెంపొందించకుండా అవినీతి, అక్రమాలకు కేంద్రంగా నిలిచింది. ప్రతీ సంవత్సరం జిల్లా క్లబ్‌లు నిర్వహించే సమ్మర్ క్యాంపులకు హెచ్‌సీఏ నిధులు కేటాయిస్తుంది. 2024 ఏప్రిల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల కోసం గానూ ఒక్కో జిల్లా క్లబ్‌కు రూ.15లక్షలు మంజూరు చేసింది. ఆయా జిల్లాల్లోని 28 సెంటర్లలో 30 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారు.వరంగల్ జిల్లాలో 6, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 3, నిజామాబాద్‌లో 3, కరీంనగర్‌లో 3, ఖమ్మంలో 3, ఆదిలాబాద్‌లో 3, హైదరాబాద్‌లో 5 సెంటర్లలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఒక్కో లూ క్యాంపులో 80 నుంచి 100 మంది పిల్లలకు శిక్షణ ఇస్తారు. దీనిలో బాలలకు సంబంధించి అండర్ అండర్ అండర్? బాలికలకు సంబంధించి అండర్ అండర్ శిక్షణ నిర్వహిస్తారు. అయితే ప్రణాళికాపరంగా అంతా బాగానే ఉన్నా..దీన్ని ఆచరించడంలో మాత్రం హెచ్‌సీఏ తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోంది.కేవలం పేరుకే జిల్లాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపుల కోసం నిధులు కేటాయిస్తుంది. కానీ ఖర్చు చేసి పిల్లలకు శిక్షణ మాత్రం ఇవ్వదు. సమ్మర్ క్యాంపుల పేరుతో తూతూమంత్రంలా శిక్షణను నిర్వహించి చేతులు దులుపుకుంటోంది. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చేయకపోగా సమ్మర్ క్యాంపులు, టోర్నమెంట్ల పేరిట ప్రతి ఏటా కోట్లాది రూపాయల అవినీతికి హెచ్‌సీఏ పాల్పడుతున్నదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపిస్తున్నది. వాస్తవానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం హైదరాబాద్ జిల్లాకే పరిమితం కావాలి. కానీ తెలంగాణలోని అన్ని జిల్లాల క్లబ్‌లు హెచ్‌సీఏ ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. అయితే హెచ్‌సీఏ పరిధిలో మొత్తం 216 క్లబ్‌లు ఉన్నాయి. వాటిలో కేవలం 8 మాత్రమే జిల్లాల క్లబ్‌లు పనిచేస్తున్నాయి.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999